

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
ఖమ్మం, మహబూబ్ నగర్
మంగళవారం 27-8-2024 పేజీలు : 8




# గద్వాల శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**అక్షర విజేత గద్వాల**

జోగులాంబ గద్వాల్ మల్దకల్ మండలం ఎలుకూరు గ్రామంలో ప్రబోధా సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది శ్రీకృష్ణుని యొక్క పుట్టుక గురించి ప్రబోధ సేవా సమితి శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు ఆశీస్సులతో మాట్లాడారు మాట్లాడారు శ్రీకృష్ణుడు క్రీస్తుపూర్వము 3228 సం? జూలై నెల 19వ తేదీన బహుళ అష్టమి దినమున వృషభ లగ్నములో పుట్టాడు. ఇప్పటికి 5252 నరుల పూర్వము శ్రీకృష్ణుడు భూమిమీద పుట్టాడు. అర్థము చేసుకుంటే ఆయన జీవితమే గొప్ప జ్ఞాన సందేశము, దానిప్రకారం శ్రీకృష్ణుని జన్మలో మడా గొప్ప జ్ఞానము ఇమిడి ఉన్నదని చెప్పవచ్చును. శ్రీకృష్ణుడు ఎదురుకాళ్ళతో పుట్టడమే ఒక విశేషమైతే, గాయని ముద్దలను కూడా విశేషతకు సంపాదించుకొన్నది అమావాస్య నుండి పౌర్ణమి వరకు 15రోజులు అట్టి పౌర్ణలు నుండి అమావాస్య వరకు 15 రోజులుండుట తలియన విషయమే. శ్రీకృష్ణుడుపౌర్ణమి నుండి అమావాస్య వరకు గల 15 మనములందు మధ్యలో మధ్యలో గల అష్టమి దినమునందు అన్మించాడు. 15 దినములలో పాడ్యమి నుండి సప్తమి వరకు 7 దినములు మధ్యలో అష్టమి, తర్వాత నవమి! పదిహేనుడు రెండు సమాన భాగములు చేయవలయునంటే 7 మరియు 7 దినములుగా విభజించగా ఒకటి శేషము మిగులును. ఆ ఒక్క దినము అష్టమిగా గుర్తించి, అష్టమికి ముందు 7, వెనుక 7 దినములు గుర్తించుకోవలయును. శ్రీకృష్ణుడు మధ్య దినమైన అష్టమియందే పుట్టుటకు విశేషమైన అర్థము గలదు. అదేమనగా భగవంతుడైన శ్రీకృష్ణుడు జ్ఞానమునకు, అజ్ఞానమునకు సంధిలాంటివాడు. అజ్ఞానము నుండి జ్ఞానమునకు, జ్ఞానము నుండి అజ్ఞానమునకు పోవుటకు ఆయన కేంద్రములాంటివాడు, ఎందరో జ్ఞానులు సహితము ఆయన తన జీవితములో నడచుకొన్న పద్ధతులనూ, ఆచరణలనూ చూచి, ఆయన చెప్పిన "గీత" అంతా బాగుగానే ఉంది, కానీ ఆయన ఆచరణ మాకు నచ్చలేదు. ప్రవర్తన ముఖ్యము కదా, లోపల గుణములను బట్టియే కదా. ఎవరైనా ఆచరించేది! ఆయన ఎన్ని చెప్పినప్పటికీ శ్రీకృష్ణుడు చేసిన పనులను బట్టి చూస్తే, బోధలు చెప్పినంత గొప్పవాడు కాదని తెలుస్తుందని అంటున్నారు. అటువంటివారు జ్ఞానము నుండి శ్రీకృష్ణుని ద్వారా అజ్ఞానములోనికి పోయినట్లే! వారికున్న జ్ఞానము నిష్ప్రయోజనమన్నమాట! శ్రీకృష్ణుడు ఏమి చెప్పాడో వారు అర్థము చేసుకోలేదన్నమాట! అట్లే శ్రీకృష్ణుని చూచి ఆయన "చెప్పినది. చేయునది. చేయించునది" అంతా ఒకటేనని తెలిసినవారు జ్ఞానమువైపు సాగిపోగలరు, కావున శ్రీకృష్ణుడు అటు జ్ఞానమునకు, ఇటు అజ్ఞానమునకు మధ్యగలవాడని తెలియునట్లు అష్టమి రోజునే ఎంచుకుని పుట్టాడు. పరమాత్మ జ్ఞానయుతుడై యుండి అజ్ఞానయుతమైన ప్రపంచములోనికి అనగా జ్ఞాన ప్రకాశవంతమైన పరము నుండి అజ్ఞాన అంధకారమైన ప్రపంచములోనికి వచ్చి భగవంతునిగా పుట్టాడు. సందర్భంగా శ్రీకృష్ణుని జన్మదిన సంబరాలలో పాల్గొన్న. డి తిమ్మప్ప. మరియు. జంగం చంద్రశేఖరయ్య. ఎల్కూరు చక్రం రెడ్డి వీరయ్య ప్రబోధా సేవా సమితి సభ్యులు వినోద్ మధు విజయ్ దేవేందర్ నవీన్ ఆంజనేయులు కళావతి శారద మౌనిక తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పాలనలో జర్నలిస్టులకు స్వేచ్ఛ

- నిర్భయంగా వార్తలు రాసుకోవచ్చు - అర్హులందరికీ ఇళ్ల స్థలాలు అక్రిడేషన్ కార్డులు
- గత ప్రభుత్వంలో జర్నలిస్టులపై కేసుల పర్వం
- సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**

జర్నలిస్టులు నిజాలను నిర్భయంగా రాయాలని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో జెన్కో కేటాయించిన స్థలంలో శ్యామల గోపాలన్ ఫౌండేషన్ చైర్మన్ సురేష్ రెడ్డి నేతృత్వంలో నూతనంగా నిర్మించిన ప్రెస్ క్లబ్ ను ఆయన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గత ప్రభు త్వానికి వ్యతిరేకంగా వార్తల రాసిన జర్నలిస్టులపై కేసులు పెట్టిన చరిత్ర ఉందని తమ ప్రభుత్వంలో విలేకరులు స్వేచ్ఛగా వార్తలు రాసుకునే వీలుందన్నారు. ఆ ట్యూబులు ఈ ట్యూబులు పేరిట తమ ప్రభుత్వంపై బురద చల్లేవారు ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. తప్పులు ప్రభుత్వం చేసిన ప్రతిపక్షం చేసిన విలేకరులు ధైర్యంగా వార్తలు రాసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వైయస్ హయాంలో హైదరాబాదులో 72 ఎకరాల భూమిలో 1050 మంది విలేకరులకు ఇంటి పట్టాలు ఇచ్చిన గత ప్రభుత్వంలో కోర్టులో విలేకరులకు స్థలాలు ఇచ్చే విధంగా తీర్పు వచ్చినా ప్రభుత్వం ఆ పని చేయలేదన్నారు. తమ ప్రభుత్వంలో త్వరలోనే జవహర్ సొసైటీకి ఈ స్థలాలను భారీ బహిరంగ సభ నిర్వహించి వారి సమక్షంలో అందజేస్తామన్నారు. కొన్ని పింక్ పేపర్లు తమపై వ్యతిరేకంగా వార్తలు రాసిన పట్టించుకోమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత తమ ప్రభుత్వా నిదేనన్నారు. అర్హులైన జర్నలిస్టు లందరికీ అక్రిడేషన్లు ఇస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం మాటలు చెప్పిందని తమ ప్రభుత్వం చేతల ద్వారా చేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. ఈ కార్యక్రమం పాల్వంచ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల కొండలరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో కే టి పిఎస్ ట్రైనింగ్ సెంటర్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసబాబు, మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, ఏపీఆర్ఓ అస్గర్ హుస్సేన్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ప్రెస్ క్లబ్ నిర్మాణదాత నల్ల సురేష్ రెడ్డి, ప్రెస్ క్లబ్ కార్యదర్శి షేక్ సుభాని, గౌరవాధ్యక్షులు సంజీవ్ కుమార్, సలహాదారులు చంద్ర నరసింహారావు, కోశాధికారి రజాక్, ఉపాధ్యక్షులు వెంకటనారాయణ, అబ్బురామ్, ఆర్ కృష్ణమూర్తి, జైనుల్లాబద్దీన్, జగదీష్, వాజిద్, వై.శ్రీనివాసరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీయూడబ్ల్యూజే యూనియన్ అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్, మిగతా 2లో...

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు





**అక్షర విజేత ఎర్రుపాలెం:**
తెలంగాణ తిరుపతిగా పేరు ప్రఖ్యాతలు గాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్యక్షేత్రములో కృష్ణాష్టమి వేడుకలు ఈవో కొత్తూరు జగన్ మోహన్ రావు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని జమలాపురం స్వామి వారి సన్నిధిలో శ్రావణ బహుళాష్టమి ఘడియలలో ఆలయం లో గోకులం నందు ఉన్న కృష్ణ పరమాత్మ విగ్రహం వద్ద గోపూజ నిర్వహించి అభిషేకం, అలంకరణ ప్రత్యేక నివేదన జరిపారు.అనంతరం భక్తులకు ప్రసాద వితరణ గావించారు. ఖమ్మం జిల్లా పల్లిపాడు గ్రామానికి చెందిన తాటిపల్లి వీరభద్రయ్య ఆర్థిక సహకారంతో శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం సీసీ నిర్మాణ రోడ్డుకు భూమి పూజ నిర్వహించారు.అదేవిధంగా సీసీ రోడ్డుతో పాటు వాహన పార్కింగ్ కూడా అనువుగా ఉండేందుకు ప్లాట్ ఫారం సౌకర్యం కూడా ఏర్పాటు చేశారు. సిసి రోడ్ ,వాహన పార్కింకి ఆర్థిక సహాయం చేసిన దాత వీరభద్రయ్యను ఈవో కొత్తూరు జగన్మోహన్రావు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.పద్మావతి అమ్మవారు, స్వామివారి ఆశీస్సులు వారికి వారి కుటుంబానికి మెండుగా ఉండాలని ఆలయ ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి ఆయన్ను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ప్రధానార్చకులు శ్రీనివాస్ శర్మ,ఆలయ పర్యవేక్షకురాలు విజయ కుమారి,గ్రామ పెద్దలు రామారావు, అంకిరెడ్డి, సుఖవాసి రమేష్,అంకశాల శ్రీనివాసరావు, ఎల్.వి నారాయణరెడ్డి, ఇ కృష్ణమూర్తి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో... (మొదటిపేజీ తరువాయి)

ఉదయ్ కుమార్, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి ఎర్ర కామేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని, దేవి ప్రసన్న, నాగా సీతారాములు, సిపిఎం, సిపిఐ పట్టణ మండల కార్యదర్శులు దొడ్డ రవికుమార్, సాయిబాబు, వీసంశెట్టి పూర్ణ, మాస్ లైన్ నాయకులు నిమ్మల రాంబాబు, ఐ ఎన్ టీ యుసి రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఏ జలీల్, 15 35 జాతీయ అధ్యక్షులు ఎంఏ వజీర్, టిఆర్పికేవిఎస్ రాష్ట్ర కార్యదర్శి చారుగుండ్ల రమేష్, 327 రాష్ట్ర కార్యదర్శి ఎంఏ మజీద్, 1104 రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రాజేందర్, కోటే శ్వరరావు, సిఐటియు రాష్ట్ర నాయకులు అంకిరెడ్డి నరసింహారా వు, పలువురు నాయకులు పాల్గొన్నారు. నాయకులను పలువురు శాలువాలు పూలమాలతో సత్కరించారు.







## సెప్టెంబర్ 8న పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**అక్షర విజేత ఖమ్మం :**
సెప్టెంబర్ 8న యస్ఆర్ %డ%బిజియన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థి సమ్మేళనం ఘనంగా నిర్వహించాలని సోమవారం విడియో కాలనీలో కళాశాల పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు నల్లమోతు తిరుమల రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నిర్ణయం జరిగింది.సమావేశం వివరాలు



పూర్వ విద్యార్థి సంఘం ప్రదానం కార్యదర్శి వి.ఆనంద్ కుమార్ పత్రికలకు విడుదల చేశారు.సెప్టెంబర్ 8న కళాశాల భూరి విరాళం దాత గెంటేల నారాయణరావు65వవర్ధంతి,మరియు గెంటేల నారాయణరావు బయోగ్రఫీ పుస్తకం ఆవిష్కరణ, కళాశాల పూర్వ విద్యార్థుల అనుభూతి, జ్ఞాపకాలు "చదువులు మ్మ ఒడిలో... జ్ఞాపకాలం!? అనబడు రెండు పుస్తకాలు ఆవిష్కరణ, మరియు పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం జరుగుతుందని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం కార్పొరేషన్ మేయర్ పునుకోలు నీరజ, కళాశాల ప్రిన్సిపాల్ తోపాటు ఖమ్మం యస్ఆర్ బిజియన్ఆర్ కళాశాల లలోచదివినయంయల్సీ, యంయల్ఏ,యంపి,లు గా పనిచేసిన వారిని విశిష్ట అతిథులుగా ఆహ్వానం పలిక నున్నట్లుఆయనతెలిపారు.కార్యవర్గ సమావేశం లో మణిభూషనాచారి, సయ్యద్ ఇస్మాయిల్,షౌకత్ ఆలీ,కత్తి నెహ్రు, గోపి శెట్టి వెంకటేశ్వర్రావు,పూదుగు వెంకటేశ్వరరావు, నాళ్ళబానూచందర్,ఆలేటి శ్రీనివాస్ ,కట్టెకోల చిన నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ గారు డ్యూటీకి ఎప్పుడొస్తారు సార్...



మహబూబ్ నగర్ కోయిలకొండ మండలం హాస్పిటల్లో డాక్టరు ఎప్పుడు ఉంటాడో ఎప్పుడు పోతాడో తెలవదు అక్కడ ఉన్న సిబ్బందిని అడుగుతే మేడం లేదు డాక్టర్ లేదు రేపు రండి అని సమాధానం చెపుతూ ఉంటారు దీనిపై దీనిపై గ్రామ పెద్దలు స్పందించాలి వేరే గ్రామాల్లో నుంచి వచ్చి వెళ్ళిపోతున్నారు గ్రామ పెద్దలు అధికారులను అడిగి 24 గంటలు డాక్టర్ ఉండేలా చూడాలని ప్రజాలు కోరుతున్నారు

## పలు కుటుంబాలకు మంత్రి పొంగులేటి పరామర్శ



**అక్షర విజేత ఖమ్మం :**
తెలంగాణ రెవెన్యూ,గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉమ్మడి ఖమ్మంజిల్లాలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగ ఖమ్మం నగరం అల్లీపురం కొత్తగూడెం ప్రాంతానికి చెందిన శీతల రామసంగం తండ్రి ఇటీవల చనిపోగా వారి కుటుంబాన్ని, సహకారనగర్ లో కిలారు రామకృష్ణ తండ్రి ఇటీవల చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి ఆత్మలకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు. ఇంకా పలువురు మృతుల కుటుంబాలను కూడా మంత్రి పొంగులేటి పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదంలో గాయపడిన వెనిగళ్ళ నాగేశ్వరరావుని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## దేవాలయ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా



**అక్షర విజేత జడ్చర్ల :**
శ్రావణమాస మహోత్సవాలు పురస్కరించుకొని జడ్చర్ల కేంద్రంలో గుట్టపై కొలువు తీరిన శ్రీశ్రీ రంగనాయక స్వామి దేవాలయాన్ని సోమవారం రోజు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భ ంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ రంగనాయక స్వామి దేవాలయానికి కొన్ని ఏళ్ళ చరిత్ర ఉంది.ఈ దేవాలయానికి అన్ని సౌకర్యాలను కల్పించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని తెలిపారు.ఈ పురాతన దేవాలయాలను అభివృద్ధి చేసుకోవడం మన బాధ్యతఅని,రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి దేవాలయ అభివృద్ధి పనులకు నిధులను తీసుకొచ్చి అభివృద్ధి చేస్తామని తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గంలోని ఉర్కొండ ఆంజనేయస్వామి దేవాలయాన్ని మరియు గంగాపూర్ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయాలను అభివృద్ధి చేస్తామని అన్నారు.తొందర్లోనే ఒక కమిటీని ఏర్పాటు చేసి ఆ యొక్క కమిటీ ద్వారా దేవాలయ అభివృద్ధి కి కృషి చేస్తానని అన్నారు.

# మానవత్వం చాటుకున్న బంగి సుదర్శన్



**అక్షర విజేత గద్వాల్ టౌన్**
గద్వాల పాత బస్టాండ్ లో ఆదివారం రోజు బంగి సుదర్శన్ కు ఫోన్ దొరకడం జరిగింది. అట్టి ఫోన్ పై ఉన్న లోగో మొబైల్ నెంబర్ ఆధారంగా విచారించగా బీపీఎం మదిగట్ల, ధూత్పూర్ మండలం కు చెందిన మహిళ ఆమెదిగా గుర్తించిన సుదర్శన్ గద్వాల పోస్ట్ డిపార్ట్మెంట్ వారికి సంప్రదించగా అట్టి ఫోన్ కు సంబంధించిన వారు సోమవారం రోజు ఉదయం గద్వాల పోస్ట్ ఆఫీస్ రాగ, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ సమక్షంలో వారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అక్కడున్న వారందరూ బంగి సుదర్శన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో**
వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా పెబ్బేర్ మండలంలో నిర్వహించడం జరిగింది. శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు దివ్య ఆశీస్సులతో శ్రీకృష్ణ పల్లకి ఊరేగింపు కార్యక్రమం పెబ్బేరు పట్టణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది పెబ్బేర్ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి హుజూర్ రవి వెంకటేశ్వర్లు రంగస్వామి వరలక్ష్మి విజయలక్ష్మి సమత సంధ్య లావణ్య బద్రి సురేష్ ఆదిలక్ష్మి ఆంజనేయులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## అంత్యక్రియలకు అభిమన్యు రెడ్డి ఆర్థిక సాయం

**అక్షర విజేత జడ్చర్ల..**
జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండలంలో తిర్మలాపూర్ గ్రామానికి చెందిన బరేగేల యాదయ్య(55) అనారోగ్యంతో మరణించారు.వారి మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని అభిమన్యు యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అభిమన్యు యువసేన మండల్ అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, దాచని శ్రీనివాస్ రెడ్డి, చంద్రయ్య, నర్సింలు, శివయ్య, విష్ణు, రాజు, రామస్వామి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాం కి తెలంగాణ ఉద్యమకారులు ఘన సన్మానం

**-బత్తుల సోమయ్య ఆధ్వర్యంలో భారీగా భారీగా తరలివచ్చిన ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమకారులు**






**అక్షర విజేత ఖమ్మం:** తెలంగాణ ఉద్యమకారుల సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బత్తుల సోమయ్య ఆధ్వర్యంలో 200 మంది తెలంగాణ ఉద్యమకారులు ఖమ్మం నుండి హైదరాబాద్ తరలివచ్చి నాడు తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన తెలంగాణ జేఏసీ చైర్మన్, ఎమ్మెల్సీ గా నూతనంగా ఎన్నికైన ప్రొఫెసర్ కోదండరాం సార్ ని గజమాలతో ఘనంగా సన్మానించి పుష్ప గుచ్చాలు శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ ఉద్యమకారుల సమస్యలు పరిష్కారం కావాలంటే ఉద్యమకారుల సంఘాలన్ని కలిసి జేఏసీగా ఏర్పడి ఐక్యంగా ఉద్యమించాలని వారి సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారాన్ని అందిస్తానని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల సమితి రాష్ట్ర అధ్యక్షులు అడ్డగుట్ట యాదగిరి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రిపుల్ రామిరెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బత్తుల సోమయ్య లు ప్రసంగిస్తూ ఎన్నో పోరాటాలు సాగించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని పది సంవత్సరాలు పూర్తయినప్పటికీ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరుల తల్లితండ్రులకు కుటుంబాలకు లాఠీలకు తూటాలకు ఎదురు నిల్చి తలలు పగిలి గాయాలై నెత్తురోడిన కేసుల్లో ఇరుక్కొని జైలుపాలైన ఉద్యమ కారులకు ప్రత్యేక రాష్ట్ర ఫలాలు అనుభవించే హక్కుగాని గుర్తింపు పొందే అర్హత గాని లేవా! తెలంగాణ రాష్ట్రం సిద్ధిస్తే తమ బానిస సంకెళ్లు తెగి తమ ఆశలు ఆశయాలు నెరవేరుతాయని తమ ప్రాణాలను పూచిక పుల్లలుగా భావించి భవిష్యత్ తరాల కోసం నెత్తుటి దీపాలై వెలుగులు పంచారు. కానీ నయా నియంతలైన కేసిఆర్ అధికారదాహంతో రాజకీయ కుట్ర చేసి ఉద్యమవీరుల త్యాగాలను కనుమరుగు చేశారని ఆరోపించారు.ఈ ద్రోహాన్ని కనిపెట్టిన కాంగ్రెస్ పార్టీ అమరవీరుల కుటుంబాలను ఉద్యమకారులను అక్కున చేర్చుకొని అభయహస్తం అందిస్తామని ఈ అంశాన్ని వారి మ్యానిఫెస్టోలో పెట్టి ఉద్యమకారులను నమ్మించారు. కాబట్టే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించారు. అందుకే ఉద్యమకారుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, వారిచ్చిన మాట ప్రకారం ప్రొ. కోదండరాం కి ఎమ్మెల్సీ ఇచ్చినట్లుగా ఉద్యమకారులకు తగిన గుర్తింపునిచ్చి న్యాయం చేయాలని ఉద్యమ నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఉద్యమ నాయకులు తుల్జారెడ్డి గంటి చంద్రుడు ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాస్ అంగిడి బిక్షంతోటవెంకటనారాయణ తీగల రాములు కోయ వెంకటనారాయణ అశోక్ సింగ్ మస్సరమేష్ ఆంజనేయులు కృష్ణమూర్తి మందడి వెంకటేశ్వర్లు చారి వడియా రాజేష్ వడ్డెబోయిన వెంకటేశ్వర్లు నేలపట్ల వీరబాబు కల్వకుంట్ల లతా బొల్లికొండ పాపయ్య కుక్కా సత్యం ఏపూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎం.వి.రామన్ పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి**
వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలోని ఎం.వి.రామన్ పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాలలోని చిన్నారులతో సాంస్కృతి శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఉపన్యాస కార్యక్రమాలు నిర్వహించి చిన్నారులతో ఉట్టిని కొట్టించారు విద్యార్థులతో ఆనంద ఉత్సవాలతో కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ డాక్టర్ మొగిలి శ్రీధర్ గౌడ్,ప్రిన్సిపాల్ శ్రీమతి ఆన్ని శ్రీధర్ గౌడ్ , వైస్ ప్రిన్సిపాల్ నాయక్ , సిన్ని మేడమ్, సింగోటం, ఐఐటి డీన్ క్రాంతి మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# రేపటి నుండి సద్దలోనిపల్లి శ్రీస్వయంభు కృష్ణ స్వామి బ్రహ్మోత్సవాలు

**మల్దకల్, ఆగస్టు 24:**
కృష్ణ, తుంగభద్ర నదులనడుమనున్న నడిగడ్డ ప్రాంతం అనేక తీర్థ క్షేత్రాలకు అలవాలమై తపసంపన్నులకు నిలయమైన విలసిల్లుతూ ఉంది. జోగులాంబ జిల్లా గద్వాల సమీపంలో మల్దకల్ మండలంలో సద్దలోనిపల్లి చిన్న పల్లెటూరు అయినా అక్కడ వెలిసిన కృష్ణ మందిరం ఎంతో పేరు పొందింది. కృష్ణుడిక్కడ కృష్ణస్వామిగా పిలవబడుతూ భక్తుల కోరికలను తీరుస్తూ ఎందరికో ఇలవేల్పుగా పూజలు అందుకుంటు న్నాడు. సుమారు 400 సంవత్సరాల కిందట కృష్ణస్వామి గద్వాల ఐజ రహదారిలోని మంద కలకు మూడు కిలోమీటర్ల దూరంలో సద్దలోనిపల్లి అనే ఈ గ్రామంలో స్వయంభుగా వెలిసినాడు. పూర్వం ఈ ప్రాంతం కలిమి పొదలతో నిండి ఉండేది. అమరవాయిలో ఒక జమిందారుకు చా లా పెద్ద ఆవుల మందు ఉండేది.

పశువులు కాసే గొల్ల పిల్లవాడు ఆవులను ఆ పొదల వద్ద మేపే వాడు. ఒక గోవు మంచి లక్షణాలు కలిగిసమృద్ధిగా పాలిచ్చేది. అది మన నుంచి విడిపోయి దూరంగా ఉన్నా ఒక పుట్ట వద్దకు వెళ్లి అక్కడ నిలబడి పుట్టలోకి పదేటట్లు పాలధారాలను కురిసేది. మళ్లీ వచ్చి మందలో కలిసేది. క్రమంగా అది ఇంటిదగ్గర పాలు ఇవ్వడం మానుకొన్నది. జీతగాని యజమాని గద్దించి అడిగినాడు అతడు మరుసటి రోజు ఆవు వెంట వెళ్లి విషయం గమనించి వచ్చి తెలిపినాడు. జమీందార్ అక్కడ ఏదో మహిమ ఉందని తవ్వించినాడు. క్రమంగా శ్రీకృష్ణ భగవానుని అందమైన విగ్రహం బయటపడింది. స్వామి వెలిసినాడని జనాలు తండోపతండాలుగా వచ్చి పూజలు మొదలుపెట్టారు.శ్రీకృష్ణ జన్మాష్టమికి ఇక్కడ మూడు రోజులపాటు బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ఇక్కడ ఉట్లు కొడుతారు. భక్తుల సౌకర్యార్థం దేవాదాయ శాఖ వారు కళ్యాణం మండపం కట్టించారు. భక్తులు జమ్మి పత్రి పూలు స్వామి తలపై ఉంచి కోరికలు కోరు కుంటారు. అవి తీరేటట్లయితే పత్రి కిందికి జారుతుంది ఇది తరతరాలుగా భక్తుల నమ్మకం. కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు గద్వాల్ వనపర్తి, కర్ణాటక ప్రాంతాల నుండి కూడా ఇక్కడ వచ్చి భక్తులు స్వామి దర్శనానికి వస్తూ ఉండటం విశేషం.

**26 నుండి బ్రహ్మోత్సవాలు**
ప్రతి సంవత్సరం శ్రావణమాసం చివరి నెలలో జరుపుకునే శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరుగుతాయని ఆలయ చైర్మన్ రామకృష్ణ,ఈ ఒ పురేందర్ కుమార్ తెలిపారు. 26న సోమవారం రాత్రి 12 గంటలకు శ్రీకృష్ణ స్వామి జననం, 27 ను మంగళవారం రాత్రి 11 గంటలకు ఉట్లు ఉత్సవం రాత్రి 12 గంటలకు రథోత్సవం, 28 పల్లకి సేవ సర్కార్ సేవ తదితర కార్యక్రమాలు జరుగుతాయని. వారు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, తదితర ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈవో తెలిపారు. శ్రీకృష్ణాష్టమి ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మల్దకల్ ఎస్సై సురేష్ గౌడ్ తెలిపారు.

# నవభారత్‌హై స్కూల్లో శ్రీ కృష్ణా జన్మాష్టమి వేడుకలు



**అక్షర విజేత అయిజ**

అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ పరిధిలోని నవభారత్ హై స్కూల్ నందు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఇందులో భాగంగా స్కూల్ కరెస్పాండెంట్ డి,చాయాదేవి, మాట్లాడుతూ విద్యార్థులకు శ్రీకృష్ణ విశిష్టత గురించి వివరించడం జరిగింది.శ్రీకృష్ణుడు క్రీస్తుపూర్వం 3228 సంవత్సరం జూలై నెల 19వ తేదీన బహుళ అష్టమి దినమున వృషభ లగ్నంలో పుట్టారు.ఇప్పటికీ 5252 సంవత్సరాలకు శ్రీకృష్ణుడు భూమి మీద పుట్టాడు,అర్థం చేసుకుంటే ఆయన జీవితమే గొప్ప జ్ఞాన సందేశం దాని ప్రకారం శ్రీకృష్ణుని జన్మలో కూడా గొప్ప జ్ఞానము ఇమిడి ఉందని చెప్పవచ్చు.శ్రీకృష్ణుడు ఎదురుకాలతో పుట్టడమే ఒక విశేషం అయితే ఆయన పుట్టిన అష్టమి దినము కూడా ఒక విశేషణ సంపాదించుకున్నది. అమావాస్య నుండి పౌర్ణమి వరకు 15రోజులు అట్లే పౌర్ణమి నుండి అమావాస్య వరకు 15 రోజులు ఉండుట అందరికీ తెలిసిన విషయమే అంటూ విద్యార్థులకు వివరించడం జరిగింది. శ్రీ కృష్ణాష్టమి భక్తితో చేయుట వలన ఆ ప్రాంతంలో ప్రకృతి భూతములు వైపరీతములు తగ్గిపోతాయని, వివరించారు.ఇందులో భాగంగా స్కూలు విద్యార్థులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఘనంగా అయిజలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**అక్షర విజేత అయిజ**

జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం ఎక్లాస్పురం గ్రామంలో ప్రబోధా సేవాసమితి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది శ్రీకృష్ణుని యొక్క పుట్టుక గురించి ప్రబోధ సేవాసమితి ఇందు జ్ఞాన వేదిక త్రైతసిద్ధాంత ఆదికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి ఆశీస్సులతో శ్రీకృష్ణుడు క్రీస్తుపూర్వము 3228 సం?జూలై నెల 19వ తేదీన బహుళ అష్టమి దినమున వృషభ లగ్నములో పుట్టాడు.ఇప్పటికి 5252 నరుల పూర్వము శ్రీకృష్ణుడు భూమిమీద పుట్టాడు.అర్థము చేసుకుంటే ఆయన జీవితమే గొప్ప జ్ఞాన సందేశము,దానిప్రకారం శ్రీకృష్ణుని జన్మలో మడా గొప్పు జ్ఞానము ఇమిడి ఉన్నదని చెప్పవచ్చును.శ్రీకృష్ణుడు ఎదురుకాళ్ళతో పుట్టడమే ఒక విశేషమైతే,గాయని ముద్దలను కూడా విశేషతకు సంపాదించుకొన్నది అమావాస్య నుండి పౌర్ణమి వరకు 15రోజులు అట్టి పార్థలు నుండి అమావాస్య వరకు 15 రోజులుండుట తలియన విషయమే.శ్రీకృష్ణుడు పార్ణమి నుండి అమావాస్య వరకు గల 15 మనములందు మధ్యలో మధ్యలో గల అష్టమి దినమునందు అన్మించాడు.15 దినములలో పాడ్యమి నుండి సప్తమి వరకు 7 దినములు మధ్యలో అష్టమి,తర్వాత నవమి! పదిహేనుడు రెండు సమాన భాగములు చేయవలయునంటే 7 మరియు 7 దినములుగా విభజించగా ఒకటి శేషము మిగులును.ఆ ఒక్క దినము అష్టమిగా గుర్తించి,అష్టమికి ముందు 7, వెనుక 7 దినములు గుర్తించుకోవలయును.శ్రీకృష్ణుడు మధ్య దినమైన అష్టమియందే పుట్టుటకు విశేషమైన అర్థము గలదు.అదేమనగా భగవంతుడైన శ్రీకృష్ణుడు జ్ఞానమునకు,అజ్ఞానమునకు సంధిలాంటివాడు. అజ్ఞానము నుండి జ్ఞానమునకు,జ్ఞానము నుండి అజ్ఞానమునకు పోవుటకు ఆయన కేంద్రములాంటివాడు,ఎందరో జ్ఞానులు సహితము ఆయన తన జీవితములో నడచుకొన్న



పద్ధతులనూ,ఆచరణలనూ చూచి, ఆయన చెప్పిన"గీత"అంతా బాగుగానే ఉంది,కానీ ఆయన ఆచరణ మాకు నచ్చలేదు.ప్రవర్తన ముఖ్యము కదా,లోపల గుణములను బట్టియే కదా.ఎవరైనా ఆచరించేది!ఆయన ఎన్ని చెప్పినప్పటికీ శ్రీకృష్ణుడు చేసిన పనులను బట్టి చూస్తే, బోధలు చెప్పినంత గొప్పవాడు కాదని తెలుస్తుందని అంటున్నారు.అటువంటివారు జ్ఞానము నుండి శ్రీకృష్ణుని ద్వారా అజ్ఞానములోనికి పోయినట్లే! వారికున్న జ్ఞానము నిష్ప్రయోజనమన్నమాట! శ్రీకృష్ణుడు ఏమి చెప్పాడో వారు అర్థము చేసుకోలేదన్నమాట! అట్లే శ్రీకృష్ణుని చూచి ఆయన"చెప్పినది.చేయునది.చేయించునది"అంతా ఒకటేనని తెలిసినవారు జ్ఞానమువైపు సాగిపోగలరు,కావున శ్రీకృష్ణుడు అటు జ్ఞానమునకు,ఇటు అజ్ఞానమునకు మధ్యగలవాడని తెలియునట్లు అష్టమి రోజునే ఎంచుకుని పుట్టాడు.పరమాత్మ జ్ఞానయుతుడై యుండి అజ్ఞానయుతమైన ప్రపంచములోనికి అనగా జ్ఞాన ప్రకాశవంతమైన పరము నుండి అజ్ఞాన అంధకారమైన ప్రపంచములోనికి వచ్చి భగవంతునిగా పుట్టాడు.ఈ సందర్భంగా శ్రీకృష్ణుని జన్మదిన సంబరాలలో పాల్గొన్న భక్తులు నరేష్ ఆచారి భాస్కరాచారి వీరేశ్ ఆచారి సతీష్ గౌడ్ ఈరన్న గౌడ్ వడ్డే వీరేష్ ఆంజనేయులు గౌడ్ లక్ష్మన్న గౌడ్ నరసింహులు గౌడ్ గంగాధర్ గౌడ్ శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో దశదిన ఖర్మలలో పాల్గొన్న రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీచైర్మన్ కొండబాలకోటేశ్వరరావు



**అక్షర విజేత ముదిగొండ**

రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో దశ దిన ఖ ర్మలలో పాల్గొన్నారు మండలంలోనిపండ్రేగుపల్లి,కమలాపురం గ్రామాలలోమరణించిన వారి చిత్రపటాలకుపూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి మండల కార్యదర్శి గడ్డం వెంకట్ గౌడ్ నాయకులు బంకా మల్లయ్య కోటి అనంతరాములు చెరుకుపల్లి బిక్షం మాలోజి గోవిందు అమరబోయిన వీరబాబు పానుగోటి ప్రసాద్ అమరయ్య షేక్ లాల్ సాహెబ్ బిఆర్ఎస్ పార్టీనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతురాలి భౌతికకాయానికి నివాళులర్పించిన బాసు హనుమంతు నాయుడు



**అక్షర విజేత గట్టు**

జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గ గట్టు మండలం మాచర్ల గ్రామానికి చెందిన మోటర్ మెకానిక్ కనికే మౌలాలి తల్లి అనారోగ్యంతో మృతి చెందింది.వెంటనే విషయం తెలుసుకొని లివారి స్వగృహానికి వెళ్లి, ఆమె భౌతిక కాయానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కిష్టప్ప, కండక్టర్ శివప్ప,రాజు నాయుడు,వెంకటేష్,నరసింహులు లోకేష్,కరెంటు బత్తలయ్య,దేవన్న,రాముడు,నరసింహులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బాలుడికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

**అక్షర విజేత అల్లంపూర్**



అలంపూర్ పట్టణంలోని 8వ వార్డు సంగమేశ్వర కాలనీకి చెందిన మహేష్ అనే బాలుడు విద్యుత్ స్తంభం పడి మృతి చెందాడు.విషయం తెలుసుకున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని బాలుడి భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారి తల్లిదండ్రులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## స్మార్ట్ కిడ్జ్‌లో శ్రీ కృష్ణాష్టమి సంబరం

**అక్షర విజేత ఖమ్మం :**

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో సోమవారం శ్రీకృష్ణుని జన్మాష్టమి వేడుకలు సంబురంగా జరిగాయి. పాఠశాల చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధా గోపికల వేషధారణలతో కోలాటం నృత్యాలతో వేడుకల్లో పాల్గొ న్నారు. బృందావనంలో శ్రీకృష్ణుడు పిల్లనగ్రోవివాయించుతూ గోపికల చుట్టూ ఉత్సాహంగా తిరిగే సన్నివేశాలను విద్యార్థులు ప్రదర్శించారు. శ్రీకృష్ణ భగవానునికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. శ్రీకృష్ణుడు గోవర్ధనగిరి పర్వతాన్ని చిటికెన వేలితో ఎత్తి గోవులను ప్రజలను రక్షించిన సన్నివేశాలను విద్యార్థులు ప్రదర్శించారు చిన్న కృష్ణుని పాదముద్రలతో చేసిన రంగవల్లులు విశేషంగా ఆకర్షించాయి తమ చిన్నారులు శ్రీకృష్ణుని వేషధారణ వెన్న ముద్దలు తినే సన్నివేశాలను చూసి విద్యార్థుల తల్లిదండ్రులు మురిసిపోయారు శ్రీకృష్ణాష్టమి వేడుకలతో పాఠశాల ఆవరణ అంతా కూడా కోలాహలంగా మారింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ శ్రీకృష్ణుని బోధనలు సమాజాన్ని సమూలంగా మార్చే విధంగా ఉన్నాయన్నారు. దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం శ్రీకృష్ణుని లీలలు దోహదపడ్డాయని వివరించారు. మంచినీ కాపాడడం కోసం శ్రీకృష్ణుడు నిర్వహించిన సాహసోపేత త్యాగాలు మరువలేనియని ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

